
# లంబాడి నృత్యం

లంబాడా వారు గిరిజనులలో ఒక తెగకు చెందినవారు. వీరు దేశమంతటా ఉన్నారు. వీరిని ఆంధ్రాప్రాంతంలో లంబాడా అని, రాయలసీమలో సుగాలీలని, తెలంగాణా ప్రాంతంలో బంజారాలని అందురు. వీరికి ప్రత్యేక భాష ఉండును కానీ లిపి ఉండదు. లంబాడీలలో 12 జాతులు ఉన్నాయి. వీరి కులపెద్దను నాయక్ అందురు. లంబాడీ స్త్రీలు మోచేతుల వరకు దంతపుగాజులు (బలియా) వేసుకొని వెంట్రుకలకు జంకాలు, కాళ్లకు వంకెలు, అద్దాలు, చిల్లరనాణేలు, పూసలు మొదలైనవి రంగురంగు బట్టలకు కుట్టి వాటిని ధరిస్తారు. జాకెట్టును వెనుకకు ధరింతురు. కాళ్లకు గజ్జెలు, చెవులకు పెద్దకమ్మలు ధరించి పావడాను తలమీద నుంచి వేసుకొని నృత్యము చేస్తారు. వీరు ఎక్కువగా కొండప్రాంతంలలోని అడవులలో ఉంటున్నారు. కానీ ఇప్పటికీ పల్లెలు, పట్నాలులో కూడా జీవిస్తున్నారు. పల్లెలలో వీరు దూరముగా నివాస ప్రాంతమును ప్రత్యేకముగా ఏర్పరుచుకొంటారు. ఆ నివాసమయును తండా అంటారు.



వీరు కష్టజీవులు వ్యవసాయం, కూలిపనులు వీరికి జీవనాధారంలు అడవిలో పండిన సీతాఫలం, సీమరేగిపండ్లు మొదలైనవాటిని దగ్గర ఉన్న గ్రామసంతలో అమ్ముకొని జీవిస్తారు. లంబాడా స్త్రీలు 10 నుండి 15 మంది వృత్తాకారములో నిలబడి అమ్మవారిని ప్రార్థిస్తూ నృత్యం చేస్తారు. వీరు కంకాళి, మరియమ్మ దేవతలనేకాక ఇతర దేవతలను కూడా పూజిస్తారు. వీరి పాటలు లంబాడీ భాషలోనే ఉంటాయి. మగవారు డప్పు మరియు నగారా వాయిస్తుంటే ఆ వాద్యాలకనుగుణంగా ఆడవారు వారి వేషధారణతో పాడుతూ నృత్యం చేస్తారు. వీరి నృత్యంలో ఆధ్యాత్మికత ప్రతిబింబిస్తూ వుంటుంది. పెళ్లిళ్ల సమయంలో కూడా వీరు నృత్యాన్ని చేస్తారు.

వీరు శివభక్తులు మహాశివరాత్రినాడు శ్రీశైలక్షేత్రంలో ఎక్కువ సంఖ్యలో తండాల నుండి లంబాడ వారు వచ్చి ఉపవాసముండి భక్తితో ఆ రాత్రి జాగారణ చేసి ఉదయం తిరిగి వారి తండాలకు వెళతారు. శ్రీశైలం, కోటప్పకొండ మొదలైన శైవక్షేత్రాలలో వీరు అధిక సంఖ్యలో వచ్చి దైవభక్తి శ్రద్దలతో దేవుని పూజించి కానుకలు సమర్పించుకుంటారు. లంబాడీ నృత్యం ఎక్కువగా పాఠశాలలో మరియు కళాశాలలోని బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగునపుడు ప్రదర్శించుట జరుగుతోంది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో జనాకర్షణ కొరకు లంబాడా నృత్యము ప్రదర్శన జరుతొంది.